జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

- ఎంపీ తలారి రంగయ్య
- పండువలా పింఛన్ల పంపిణీ


కంబదూరులో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న ఎంపీ తలారి రంగయ్య

కంబదూరు/కుందుర్పి: పేదల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య సూచించారు. కంబదూరు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంపీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా పింఛన్‌ను రూ.3 వేలుకు పెంచిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. కులమత బేధాలు లేకుండా పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలకే ప్రాధాన్యత ఇచ్చేవారని గుర్తుచేశారు. సీఎం జగన్ సచివాలయ, వలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ఇంటి ముంగిటకే పథకాలు అందజేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని బలపరిచి మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కళ్యాణదుర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలన్నారు. అంతకు ముందు ములకనూరు, కదిరిదేవరపల్లి, అండేపల్లి గ్రామాల్లో ఆయనకు పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, రాష్ట్ర జానపద, సృజనాత్మకత అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, ఎంపీపీ తిమ్మరాజమ్మ, తహసీల్దార్ నయాజ్ అహ్మద్, ఎంపీడీఓ సుధాకర్ రాజు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రఘునాథ్‌రెడ్డి, తాలూకా వాల్మీకి సంఘం అధ్యక్షుడు ములకనూరు గోవిందు, పార్టీ మండల కన్వీనర్ బాలరాజు, జేసీఎస్ కన్వీనర్ సాకే గంగాధర్, వైస్ ఎంపీపీ భీమేష్, తిమ్మరాయుడు, నాయకులు నీలకంఠరప్ప, సర్పంచులు హరినాథ్, గొల్లపల్లి రామాంజినేయులు, అమర్, లక్ష్మీదేవమ్మ, శివ, చెన్నయ్య, గంగాధర, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

- కుందుర్పి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎంపీ తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి తనను కళ్యాణదుర్గం సమన్వయకర్తగా ఎంపిక చేశారని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తూ నియోజికవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, జెడ్పీటీసీ సభ్యుడు రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సర్పంచులు కమలమ్మ, అతావుల్లా, సచివాలయ కన్వీనర్ ఈ.రాము తహసీల్దార్ విజయకుమారి, ఎంపీడీఓ లక్ష్మీనరసింహ మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, నాయకులు చందన శివాజీ, రామూర్తి, పెద్దప్పయ్య, ఆర్‌ఎంపీ వేణుగోపాల్, కలిగొలిమి నాగరాజు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్

రాయదుర్గం: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం కమిషనర్ దివాకర్‌రెడ్డి, వైస్ చైర్మెన్లు శ్రీనివాస్‌యాదవ్, వలీబాషా, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, నాయకుడు పోరాళ్ల శివా, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులతో కలసిమున్సిపల్ చైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప కొత్తగా మంజూరైన 109 మందికి కలిపి 6,871 పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడారు.. ఇచ్చిన మాట ప్రకారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏటా రూ.250 పెంచుతూ ఈ నెల నుంచి రూ.3 వేలు పింఛన్ అందిస్తున్నారన్నారు. పేదలంతా సీఎం జగన్ కు అండగా నిలవాలన్నారు. టీడీపీ నాయకులు చెప్పే కల్లిబొల్లి మాటలు నమ్మవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పోరాళ్ల గోవిందరాజులు, పక్రుద్దీన్, చన్నవీరప్ప. పద్మజ, శ్రీనివాసరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జులు దివాకర్, నిజామ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని 14 సచివాలయాలు, 19 గ్రామపంచాయితీల్లో సోమవారం నూతన పింఛన్లను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 143 కొత్త పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీఓ కొండయ్య తెలిపారు. మండలంలోని జుంజురాపంల్లిలో మాజీ ఎంపీపీ మఠం కుమారస్వామి, నాయకుడు మఠం మంజునాథస్వామి నూతన పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ భీమప్ప, పంచాయతీ కార్యదర్శి అశోక్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కణేకల్లు: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం 'వైఎస్సార్ పెన్షన్' కానుక కింద కొత్త వారికి పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, జెడ్పీటీసీ డి.పద్మావతి, ఎంపీపీ సంధ్య, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్ప చౌదరి, పార్టీమండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్‌డీ గూడెన్న, యర్రగుంట, గోపులాపురం సర్పంచులు వన్నూరమ్మ, ప్రకాష్‌చౌదరి, నాగేపల్లి ఎంపీటీసీ బోయ జయరాం తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లులో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ పరమేశ్వర, ఎంపీటీసీ చిక్కణ్ణ తదితరులు పాల్గొన్నారు.


బొమ్మనహాళ్ మండలం నేమకల్లులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ పరమేశ్వర


కుందుర్పిలో మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య


రాయదుర్గం మున్సిపల్ కార్యాలయంలో కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ శిల్ప


రాయదుర్గం మండలం జుంజురాంపల్లిలో కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ కుమారస్వామి


కణేకల్లులో కొత్తవారికి పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు

క్లుప్తంగా

అనంతపురం వెళ్లి పింఛన్ అందజేత


అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పింఛన్ అందిస్తున్న వలంటీర్ గోపాల్

గుమ్మఘట్ట/వజ్రకరూరు: జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పింఛన్ లబ్ధిదారుకు వలంటీర్ ఎం.గోపాల్ పింఛన్ సొమ్ము అందించి శభాష్ అనిపించుకున్నారు. గుమ్మఘట్ట మండలంలోని కలుగోడు గ్రామానికి చెందిన ఖతిజాబి అనారోగ్యానికి గురికావడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో రెండు నెలలుగా చికిత్స పొందుతూ ఉంది. విషయం తెలుసుకున్న వలంటీర్ అనంతపురం వెళ్లి పింఛన్ సొమ్ము అందజేశారు. అలాగే వజ్రకరూరు మండల కేంద్రంలోని రాజీవ్ కాలనీకి చెందిన ఫింఛన్‌దారు బోయరామిరెడ్డి అనారోగ్యంతో గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం వలంటీర్ రాజశేఖర్ అక్కడకి వెళ్లి ఆయనకు పింఛన్ అందచేశాడు. ఈసందర్భంగా పింఛన్‌దారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పశువుల షెడ్లకు దరఖాస్తుల ఆహ్వానం

గుమ్మఘట్ట: పశువుల షెడ్ల కోసం రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పశువైద్యుడు నవీన్‌కుమార్ తెలిపారు. మండల వ్యాప్తంగా 50 షెడ్లకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందన్నారు. రెండు పశువులున్న షెడ్డుకు రూ.లక్ష, నాలుగు పశువులకు రూ.1.50 లక్షలు, ఆరు పశువులకు రూ.1.80 లక్షలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఐదు ఎకరాల్లోపున్న రైతులు మాత్రమే అర్హులన్నారు. జాబ్‌కార్డు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పట్టాదారుపాసు పుస్తకం, బ్యాంక్ పాసుపుస్తకం జిరాక్సులను రాయదుర్గం పశువుల ఆస్పత్రిలో అందించాలన్నారు.

పశువులకు టీకాలు


నేత్రపల్లిలో పశువులకు టీకాలు వేస్తున్న వైద్యుడు

గుమ్మఘట్ట: మండలంలోని నేత్రపల్లి, గలగల గ్రామాల్లో సోమవారం 590 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యుడు నవీన్‌కుమార్ తెలిపారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ద్వారా పశువులకు గాలికుంటు వ్యాధి నియంత్రణ టీకాలు వేశామన్నారు. మంగళవారం పైదొడ్డి, ఎస్.కె.దొడ్డి, గొడ్లయ్యదొడ్డి గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వరదరాజులు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

'ఉపాధి' కల్పనలో నిర్లక్ష్యం చేయొద్దు


మాట్లాడుతున్న ఎంపీడీఓ నాగభూషణ రెడ్డి

కూడేరు: ఉపాధి పథకం కింద కూలీలకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీడీఓ నాగభూషణరెడ్డి సూచించారు. పనుల కల్పనపై సోమవారం ఆయన ఉపాధి సిబ్బందితో సమీక్షించారు. ప్రతి కూలీకి పనులు కల్పించాలన్నారు. రోజుకు సుమారు 500 మంది కూలీలు పనులకు వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ తులసీ ప్రసాద్, ఇంజినీర్ రవి, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సరస్వతి విగ్రహావిష్కరణ


సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

వజ్రకరూరు: మండల కేంద్రంలోని ఆదర్శ (మోడల్) పాఠశాలలో సోమవారం సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విగ్రహదాత పారా రామచంద్రప్రసాద్, దాతలు వరాల జయేంద్రరెడ్డి, కాడప్పగారి భీమిరెడ్డి, పి.మధుసూదన్‌రెడ్డి, మల్లెల సుధాకర్‌రెడ్డి, కురువ చిన్ననీలప్ప,చక్రాల శివప్రసాద్, బీకే రాధాక్రిష్ణ, బొబ్బూరు చంద్రశేఖర్ , పామిడి మహమ్మద్, జంగమ విశ్వనాథస్వామిని పేరెంట్స్ కమిటీ చైర్మన్ కాప భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపల్ శ్యామలదేవి సత్కరించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు శ్రీధర్‌రెడ్డి, రిటైర్డు ఎంపీహెచ్‌ఈఓ ఖాజాపీరా , జె వీవీ నాయకుడు మల్లికార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం


మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ పెద్దపీట వేస్తున్నారని ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి అన్నారు. పట్టణంలోని తన నివాసం వద్ద కలిసేందుకు వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సోమవారం వరుస సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. సీఎం జగన్ విశ్వసనీతకు మారుపేరుగా నిలిచారని కొనియాడారు. చెప్పాడంటే .. చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో స్థిరంగా నిలిచిపోయిందన్నారు. నవరత్న పథకాలు నవశకానికి నాంది పలికాయన్నారు. ప్రతి కుటుంబానికి గరిష్ఠంగా రూ.1.50 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు వివిధ పథకాల లబ్ధి చేకూరిందన్నారు. రాజకీయాల్లో 40 ఏళ్ల ఇండస్ట్రీ 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రి చేసిన అనుభవం ఉందంటూ చంద్రబాబు గొప్పలు చెప్పడం తప్పా, ఆయన హయాంలో చెప్పుకోవడానికి ఒక్క పథకం లేదన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి, ఆసరా, చేయూత, రైతు భరోసా, విద్యాదీవెన, వసతిదీవెన, విద్యాకానుక, విదేశీవిద్య, తోడు, నేతన్ననేస్తం, వైఎస్సార్ పెళ్లికానుక, నాడు-నేడు లాంటి పథకాలు అందజేసి పేదలకు చేరవయ్యారన్నారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని హితవుపలికారు. అనంతరం పార్టీ నాయకుడు వరకూటి నవీన్‌మార్‌రెడ్డి ఆధ్వర్యంలో బైకు ర్యాలీ చేపట్టి యూత్‌తో కలసి మెట్టు ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, నాయకులు హంపారెడ్డి, పోరాళ్ల శివ, పాటిల్ వెంకటరెడ్డి, వీరభద్రారెడ్డి, కణేకల్లు ఎంపీపీ సంధ్య, మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు నాగిరెడ్డి, ఎర్రగుంట కేశవరెడ్డి, పైనేటి తిమ్మప్ప, మారంపల్లి మారన్న, ఎంపీటీసీ జయరాములు, బ్రహ్మానందరెడ్డి, హనుమంతప్ప, చిన్న సర్మాస్, పెద్దిరెడ్డి, వార్డు ఇన్‌చార్జు నిజామ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను విమర్శిస్తే పుట్టగతులుండవు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుణ్యాన రాజకీయంగా ఎదిగిన వారు ఆయన్నే విమర్శిస్తే పుట్టగతులండవని వైఎస్సార్‌సీపీ నాయకుడు వరకూటి నవీన్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి సోమవారం ఆయన నివాసం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విశ్వసనీయతకు సీఎం జగన్ మారుపేరైతే.. కొందరు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ వచ్చారని ఎదేవా చేశారు. అలాంటి వారికి తగిన గుణం చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు. 2024లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌జే ప్రకాష్

ఉరవకొండ: పట్టణంలోని క్లాక్‌టవర్ వద్ద ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. నూతన విగ్రహన్ని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌జే ప్రకాష్ మాదిగ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ దేశానికే మార్గదర్శకన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి మరులేనిదన్నారు. ఆ మహనీయుడి ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ఉరవకొండలో జగ్జీవన్‌రామ్ విగ్రహన్ని ఆవిష్కరించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం విగ్రహ దాత, వాల్మీకి సంఘం అధ్యక్షుడు ఇంద్రావతి సురేంద్రను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి స్వామిదాస్, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏసీ ఎర్రిస్వామి, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు, కొకుంట్ల రవి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే సీఎం లక్ష్యం


కూడేరు మండలం కరుట్లపల్లిలో రైతులకు భూహక్కు పత్రాలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి


విడపనకల్లు మండలం ఎస్.తిమ్మాపురంలో భూ హక్కు పత్రాలను రైతులకు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

కూడేరు: రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మాపురం పంచాయతీలో భూ రీ సర్వే పూర్తి కావడంతో రెవెన్యూ అధికారులు సోమవారం కరుట్లపల్లిలో సర్పంచ్ ఓబుళమ్మ అధ్యక్షతన రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ వందేళ్ల తర్వాత సీఎం జగన్ నేతృత్వంలో భూ రీ సర్వే జరిగిందన్నారు. తిమ్మాపురం, పి.నారాయణపురం, కరుట్లపల్లి గ్రామాల్లో మొత్తం 6,570 ఎకరాల్లో రీ సర్వే చేసి 1,207 మందికి ఒకేసారి పట్టాదారు పుస్తకాలు ఇవ్వడం గర్వించదగ్గ విషయమన్నారు. మండలంలో మిగిలిన గ్రామాల్లోనూ సర్వే కొనసాగుతోందని, రైతులు అధికారులకు సహకరించాలన్నారు. పాస్ పుస్తకాలు పొందిన రైతులంతా హర్షం వ్యక్తం చేస్తూ సీఎం జగన్‌కు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణరెడ్డి, మండల అగ్రి అడ్వైజరీ చైర్‌పర్సన్ నిర్మలమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పద్మావతి, పి.నారాయణపురం సర్పంచ్ హనుమంత రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, నాయకులు అక్కులన్న, శంకరయ్య, ఎంసీ ఆంజనేయులు, రీసర్వే డీటీ విజయ కుమార్, వీఆర్వోలు నరసయ్య, సాయి, సర్వేయర్లు చంద్రశేఖర్, ఓబుళపతి , రైతులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని గడేకల్లు గ్రామ పంచాయతీ మజరా గ్రామం ఎస్.తిమ్మాపురంలో 422 మంది రైతులకు వైఎస్సార్ జగనన్న శ్వాశత భూ హక్కు పట్టాలను సర్పంచు సుశీల, ఎంపీపీ కరణం పుష్పావతి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రీ సర్వే చేయించి రైతులకు శాశ్వత భూ హక్కు పట్టాలను అందించేలా మహత్తర కార్యక్రామాన్ని చేపట్టారని కొనియాడారు. రీ సర్వే ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు హనుమంతు, నాయకులు భీంరెడ్డి, ధనుంజయరెడ్డి, ఉమాశంకర్, మాధవరెడ్డి, శివారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జయరాముడు, దుగ్గెన్న, కర్రెన్న, సుంకన్న, తిమ్మా రెడ్డి, నెట్టికల్లు, మస్తాన్, వీఆర్వో రంగస్వామి, చత్రనాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం


మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలని కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య సూచించారు. మండలంలోని బోరంపల్లిలో సోమవారం రాత్రి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం పార్టీ సమన్వయకర్తగా నియమించారన్నారు. కళ్యాణదుర్గంలో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసేందుకు అందరం సమన్వయంతో పనిచేయాలన్నారు. అన్ని కులాలను కలుపుకుని సమష్టిగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రఘునాథ్‌రెడ్డి, స్థానిక నాయకులు సోమశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మంజునాథ్‌రెడ్డి, మహదేవరెడ్డి, చాపిరి హనుమంతప్ప, గోళ్ల సూరి పాల్గొన్నారు.

బియ్యం సరఫరా సక్రమంగా చేయండి

పేదలకు రేషన్ బియ్యం సక్రమంగా సరఫరా చేయాలని ఎంపీ తలారి రంగయ్య సూచించారు. కంబదూరు మండలం ములకనూరులో ఇంటింటికీ రేషన్ పంపిణీని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ డోర్ డెలవరీపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. బాధ్యతతో పనిచేయాలని ఎండీఎంలకు సూచించారు.

నేడు నియోజకవర్గ స్థాయి సమావేశం

కళ్యాణదుర్గం: విజయవాడలో జనవరి 19న నిర్వహించే అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ సందర్భంగా మంగళవారం స్థానిక సుబ్రమణ్యేశ్వర స్వామి కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి సన్నాక సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీ తలారి రంగయ్య కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ఉంటుందని, ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జేసీఎస్ మండల కన్వీనర్లు హాజరుకావాలన్నారు.

టీడీపీకి మైనార్టీలు ఇప్పుడు గుర్తొచ్చారా?

రాయదుర్గం: తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండే సమయాన ముస్లిం, మైనార్టీలకు ఇటు పదవుల్లోనూ, అటు పథకాల్లోనూ మొండిచెయ్యి చూపిన పచ్చ నాయకులు ఎన్నికలు దగ్గరపడేకొద్దీ మళ్లీ ఆత్మీయ సమావేశాల పేరిట ఓట్లు దండుకునేలా కుట్రలు చేస్తున్నారని ఆ వర్గాల్లోని పెద్దలు కొందరు విమర్శిస్తున్నారు. ఉన్నట్టుండి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివా సులకు మైనార్టీలు గుర్తుకురావడం విశేషంగా ఉందంటూ హేళనగా మాట్లాకుంటున్నారు. మంత్రిగా ఉండే సమాయన బైపాస్‌రోడ్డులో షాదీమాల్ నిర్మాణానికి భూమిపూజ చేసి వదిలేసింది ఎవరో ఆలోచించుకోవాలన్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ముస్లిం, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్పా అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయలేదని వాపోతున్నారు. ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట వేశారని గుర్తు చేసుకుంటున్నా రు. గత టీడీపీ హయాంలో తమను చంద్రబాబు ప ట్టించుకోలేదని.. ప్రస్తుతం సీఎం జగన్ రాజకీయంగా సముచిత గౌరవం కల్పించారన్నారు. అనేక పదవులిచ్చి ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ముస్లిం, మైనార్టీలకు జగన్‌తో విడదీయరాని బంధం ఉందని, వేరుచేయడం సాధ్యం కాదని బహిరంగంగా చెప్పుకోవడం విశేషం.

సంక్షిప్త సమాచారం

దుర్గమ్మ, దుగ్గెమ్మ ఆలయాల్లో పూజలు

విడపనకల్లు: మండలంలోని గడేకల్లు గ్రామ పంచాయతీ మజరా గ్రామంలో సోమవారం దుర్గమ్మ, దుగ్గెమ్మ ఆలయాల్లో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పునః నిర్మాణంలో భాగంగా సోమవారం దేవాలయ గోపురాలపై కలశ ప్రతిష్ఠ చేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, ఎంపీటీసీ ఓబుళేసు, నాయకులు భీంరెడ్డి, మేకల పంపాపతి, శివారెడ్డి, ధనుంజయరెడ్డి, ఉమాశంకర్ , మాధవరెడ్డి, మేకల ఈరన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

దళితులకు శ్మశాన వాటికలు ఏర్పాటు చేయండి

శెట్టూరు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో దళితులకు ప్రత్యేక శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ఫణికుమార్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు వెట్టి వన్నూరుస్వామి, మారెన్న అధికారులకు పలు సమస్యలపై ఫిర్యాదు చేశారు. మండల కేంద్రలంలో పాత కరెంటు స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని తొలిగించి కొత్తవి ఏర్పాటు చేయాలని విద్యుత్ ఏఈ జయకృష్ణను కోరారు.

కొనసాగుతున్న సంకల్ప యాత్ర

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని బ్యాడ్రహళ్లి, గరుడాపురం పంచాయతీల్లో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈఓఆర్‌డీ బాలాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ సీజ్

రాయదుర్గం: వేదావతి హగరి నుంచి కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టణ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఓ టిప్పర్ పోలీసులకు సోమవారం పట్టుబడింది. అర్బన్ సీఐ లక్ష్మన్న వివరాల మేరకు.. పైతోట వరకు టిప్పర్ పర్మిట్ పొంది ఉంది. అందుకు సంబంధించిన ఆధారాలు తెలిపేందుకు ఇప్పటిదాకా ఎవరూ ముందుకు రాలేదు. సమగ్ర విచారణ జరిపి అక్రమమని తేలితే కఠిన చర్యలు చేపడతామని సీఐ తెలిపారు.

జ్వరంతో విద్యార్థిని మృతి

కణేకల్లు: మండల కేంద్రంలోని జెడ్పీ బాలికల హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న కె.సంధ్య (15) జ్వరంతో బాధపడుతూ బళ్లారి విమ్స్‌లో సోమవారం మృతి చెందింది. మండలంలోని కె.కొత్తపల్లి గ్రామానికి చెందిన రత్నమ్మ, ప్రకాష్‌కు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడున్నారు. రెండో కూతురు సంధ్య వారం రోజుల నుంచి తీవ్రమైన జ్వరంతో బాధపడుతుండడంతో తల్లిదండ్రులు బళ్లారి విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థిని సోమవారం కన్నుమూసింది. సంధ్య మృతిపై హెచ్‌ఎం మల్లికార్జున, ఉపాధ్యాయులు సానుభూతి తెలిపారు.

'ఆడుదాం ఆంధ్రా' విజయవంతం చేయండి

కూడేరు: మండల స్థాయిలో ఈ నెల 10 నుంచి నిర్వహించే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీపీ నారాయణరెడ్డి సూచించారు. పోటీలను విజయవంతం చేయాలంటూ సోమవారం కూడేరులో హైస్కూల్ విద్యార్థులతో కలసి అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగభూషణ రెడ్డి, ఈఓఆర్డీ లక్ష్మీనరసమ్మ, పంచాయతీ కార్యదర్శి రఘు, హైస్కూల్, కేజీబీవీ పీడీలు అక్కులప్ప, నరసింహులు, అంజనాబాయి, రుక్మిణి, రిజ్వానా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వజ్రకరూరు: ఈనెల 10 నుంచి మండలస్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభిస్తామని ఎంపీడీఓ విజయలలిత తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 10, 11, 12 న గ్రామస్థాయిలో గెలుపొందిన జట్లకు పోటీలు నిర్వహిస్తామన్నారు.

కోతుల బెడద నుంచి రక్షణ కల్పించండి

వజ్రకరూరు: కోతుల బెడద నుంచి రక్షణ కల్పించాలని బ్రాహ్మణవీధికి చెందిన బలుసు మనోహర్, కవిత, శ్రీనివాసులు, రత్నమ్మ, వెంకటేష్, లక్ష్మిదేవి,రమాదేవి, శ్రీరాములు, సుదర్శన్,రాధిక తదితరులు కోరారు. ఈమేరకు వారు సోమవారం గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అలాగే కాలనీలో పారిశుధ్యం మెరుగుపరచాలని వారు కోరారు.

నేడు 'జగనన్న ఆరోగ్య సురక్ష'

రాయదుర్గం రూరల్/ కణేకల్లు: రాయదుర్గం మండలంలోని మల్లాపురం, కణేకల్లు మండలంలోని కళేకుర్తిలో మంగళవారం రెండోదశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు సోమవారం తెలిపారు.